ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 12 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08

## కేశవ స్మృతి మందిరం పనులను పరిశీలించిన త్రిపుర గవర్నర్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామాన్ని మంగళవారం త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాతం పలికారు. అనంతరం ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ.. ఈ గ్రామం చారిత్రాత్మక కేంద్రమన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బాలిరామ్ హెగ్డేవార్ జన్మించిన కందకుర్తి గ్రామమని, అందకే ఈ గ్రామాన్ని సందర్శించాలని వచ్చానన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణంలో ఉన్న కేశవ స్మృతి మందిరం పనులను పరిశీలించారు. అనంతరం త్రివేణి సంగమం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు చశారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 2025 దసరా నాటికి వందేళ్లు అవుతున్న సందర్భంగా కేశవ స్మృతి మందిరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, అంకు మహేష్, ప్రవీణ్ మహారాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల చట్టాన్ని ఎత్తివేసి..
# కార్మికుల కొనుగోలుశక్తి నిర్వీర్యం

* ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారిరాములు
* భవన నిర్మాణ కార్మికుల 3వ మహా సభల కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలు రద్దు చేసి, కనీస వేతనాల చట్టాన్ని ఎత్తివేసి కార్మికుల కొనుగోలు శక్తిని హరించిందని ఎఐటియుసి అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. మంగళవారం సిరిసిల్ల లేబర్ అడ్డాలో భవన నిర్మాణా కార్మికుల మూడవ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 55సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుడు సహజ మరణం చెందితే 5లక్షలు, ఆక్సిడెంట్‌కు గురైతే 10లక్షలు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. డెలివరీకి 50వేలు, వివాహానికి లక్ష రూ.లు అందించాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని కోరారు. లేబర్ కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోల శ్రీనివాస్, పెయింటర్ బాలయ్య, గొడిసెల పరశురాములు, పెయింటర్ శేఖర్, తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి: తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూ ట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓ టు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చి గురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ గ్రామన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు నరేందర్‌రెడ్డి గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని కోరా రు. మ ంగళవారం విలేకర్లతో మాట్లాడారు. విద్యావేత్తగా విద్యారంగంపై ప ట్టు కలిగిన నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నద ని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అ త్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగ స మస్య, పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేశారని, బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. బిఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను నమ్మవద్దని సూచించారు.



## సింగరేణి నూతన డైరెక్టర్లను సన్మానించిన ఏఐటియుసి నాయకులు

సింగరేణి సంస్థ మనుగడకు, కార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

వివరాలు... లోపలి పేజీలో



# ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని అన్ని వైద్య సేవలు అన్ని పేషంట్లకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్సిడి వార్డును సందర్శించి హైపర్‌టెన్షన్ డయాబెటిస్ రోగులకు సరైన మందులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు.

వివరాలు... లోపలి పేజీలో

## వరి పంట పొలాలను పరిశీలించిన ఎఓ



**ప్రజాపక్షం/సోన్ :**మండల కేంద్రంలో వరి పంట పొలాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ పరిశీలించారు.వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.దీని నివారణకు కారటప్ హైడ్రక్లోరైడ్ 75 శాతం సూపర్ ఫాస్పేట్ 250 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని అన్నారు.

## ముగిసిన గజ్జలమ్మ వార్షికోత్సవం...



**ప్రజాపక్షం/కుంటాల ;**కుంటాల మండల ప్ర జల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ దేవి పంచమ వా ర్షికోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ గురుమంచి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ఉదయం నిత్య విధి, మహా పూర్ణ హారతి,కుంభాభిషేకము,గ్రామ మహిళలచే పెద్ద ఎత్తున బోనాల పండుగ జరిపించారు.మధ్యాహ్నం మహిళలు అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం బోనాన్ని తలపై పెట్టుకొని పోతురాజు విన్యాసాలు,శివసత్తుల పూనకాల తో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని గజ్జల మ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు.మెక్కులు చెల్లించుకున్నారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గజ్జలమ్మ దేవిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమ ంలో గ్రామ పెద్దలు,యువకులు,నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించాలి



**ప్రజాపక్షం/తానూర్ :**మండల కేంద్రమైన తానూర్‌లో ఎంపిడిఒకార్యాలయంలో మంగళవారం డిఆర్‌డిఒవిజయలక్ష్మి ఉపాధి హామీ సి బ్బందికి,గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స మీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె గ్రామంలోని నర్సరీలో నాటిన ప్రతి మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు.జాబ్ కార్డు ఉ న్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలనీ,గ్రామపంచాయతీ కార్యాలయం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు నిర్వహించాలన్న రు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒఅబ్దుల్ సమ ద్,ఎంపిఒనసిరుద్దీన్,ఎపిఒగంగాధర్, ఉ పాధి హామీసిబ్బంది,గ్రామకార్యదర్శులుపాల్గొన్నారు .

# కామ్రేడ్ యాదగిరి సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి ఆదర్శ కమ్యూనిస్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలంగా పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరి సంతాప సభను పార్టీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈనెల 17న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని సిపిఐ (ఎంఎల్) మా స్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. మంగళవారం ఎన్ఆర్ భవన్, కోటగల్లిలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరి సంతాప సభకు సంబంధించిన గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈనెల 17న రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సంతాప సభకు జిల్లానలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కామ్రేడ్లు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి సి.హెచ్.సాయన్న, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, టియుసిఐ జిల్లా నాయకులు విఠల్, కిరణ్, రవి, సిఎల్‌పి జిల్లా నాయకులు జలందర్ పాల్గొన్నారు.

# జిపి ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీసీ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారిగా ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వరిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 545 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని 6064 ప్రిసైడింగ్ అధికారులు, 8160 మంది ఓపీఓల ర్యాండమైజేషన్ జరిపారు. మాస్టర్ ట్రైనర్స్‌చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షన తరగతులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ ఆర్‌డిఒ రాజేంద్రకుమార్, డిపిఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో గంజాయి పట్టివేత




**ప్రజాపక్షం / బాన్సువాడ :**భారీ మొత్తంలో గంజాయిని రవాణా చేస్తున్న ముఠాను సిని ఫక్కిలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంటు, టాస్క్‌ఫోర్సు సిబ్బంది చేజ్ చేసి గంజాయి తరలిస్తున్న ముఠాను వెంబడించి 90 కిలోల 830 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధారి మండలంలోని జెమిని తండాకు చెందిన సత్నం, వినోద్, శంకర్, నల్గొండ జిల్లాలోని అంబాల గ్రామానికి చెందిన తిరుపతి అనేవ్యక్తులు గంజాయిని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల నుండి తీసుకువచ్చి కర్ణాటక సరిహద్దుల్లో నిలువచేసి అక్కడి నుండి మహారాష్ట్రలోని నాందేడ్ తదితర ప్రాంతాలకు తరలిస్తుండగా మంగళవారం ఉదయం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ శివారులో ఉదయం 5.30 గంటలకు ఎక్సైజ్ పోలీసులు గంజాయి తరలిస్తున్న రెండు కార్లను వెంబడించగా ఒక కారును పట్టుకోవడం జరిగిందని, మరో కారు పరారైనట్టు తెలిపారు. గంజాయి తరలిస్తున్న స్కార్పియో వాహనం, ద్విచక్ర వాహనంతోపాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా వారి నుండి 90 కిలోల 830 గ్రాముల గంజాయిని పట్టుకున్నామని, వీటి విలువ సుమారు రూ. 50 లక్షల వరకు ఉంటుందన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు ఆయన తెలిపారు. గంజాయి విక్రయించినా, తరలించినా అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ జిల్లా అధికారి హనుమంతరావు, ఎన్‌ఫోర్సుమెంట్ సిఐలు స్వప్న, సుందల్ సింగ్, ఎక్సైజ్ ఎస్ఐ తేజస్విని, రవికుమార్, శరత్ కుమార్, అమీద్, విష్ణు, సందీప్ కుమార్, సందీప్, శ్రీకాంత్‌రెడ్డి, మారుతి, అవినాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులగణనను రీసర్వే చేయాలని ఎంఎల్‌సి కవితకి వినతి



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనను రీ సర్వే చేయాలని కోరుతూబిసి నాయకులు ఎంఎల్‌సి కవితకి వినతిపత్రం అందజేశారు. జగిత్యాల పట్టణంలోని జరిగిన సమావేశంలో ఎంఎల్‌సి కవితని బిసి నాయకులు కలిసి తమ వినతిని తెలిపారు.ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ గతంలో బిసిలు 56శాతం ఉంటే , ప్రస్తుతం 46 శాతం చూపించి బిసిల జనాభాను తగ్గించారని అన్నారు. గత సమగ్ర కుటుంబ సర్వేతో పోలిస్తే బిసి జనాభా ఇప్పుడు ఎందుకు తక్కువ చేసి చూపించారని అన్నారు.బిసిలకు 42శాతం రిజర్వేషనులు కల్పించాలని కోరుతూ , ప్రతి సామాజిక వర్గాల వారికి వారి వారి జనాభా అనుగుణంగా విద్య , ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రాతినిథ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, యువజన సంఘం అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిసి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి తిరుపురం రాంచందర్, మహిళ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండా రోజా, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్‌కుమార్, బిసియువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల సంజయ్ సామ్రాట్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, సంఘం పట్టణ అధ్యక్షులు రాపర్తి రవి, దుబాయ్ ఎన్నారై యాగండ్ల రమేష్‌గౌడ్, కాసారం సతీష్ గౌడ్, పాలెం జలంధర్,హరీష్‌గౌడ్, రొట్టె శ్రీధర్, లింబాద్రి గౌడ్, అంజయ్య, యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్యబిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్‌సి జీవన్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల పట్టణంలోని ఎంఎల్ సి జీవన్‌రెడ్డి నివాసంలో ఎంఎల్‌సి జీవన్‌రెడ్డిని మార్యదపూర్వకంగా కలిసి పురానిపేట, బోయవాడ లోగల శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకి హాజరు కావాలని లక్ష్మి నరసింహస్వామి కమిటీ వారు కోరుతూ ఎంఎల్‌సికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఆలయ అర్చకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడిపై భౌతిక దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అర్చకులు సిరిసిల్ల పార్థసారతి కోరారు.ఆలయ అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీమదేలేశ్వర స్వామి ఆలయంలో భక్తులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల పార్థసారదిశర్మ పాల్గొని మాట్లాడుతూ భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధాన కరగా ఉండే ఆలయ అర్చకుని పై భౌతిక దాడి నిర్వహించడం శోచనీయమన్నారు. అర్చకుని పై కఠినమైనటువంటి పదజాలాన్ని వాడుతూ రామరాజ్య స్థాపనకు మాతో కలిసి రావాలని వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి తన గుంపుతో చిలుకూరు బాలాజీ అర్చకుని పై ఒత్తిడి తీసుకురావడం ఖండిస్తున్నామన్నారు. మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నా రు.

## తత్కాలికంగా నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు..



**ప్రజాపక్షం/వెల్గటూర్:**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గల శాతవాహన జిన్నింగ్ , ప్రాసెసింగ్ పత్తి మిల్లులో కొనుగోళ్లు ఆధార్ పోర్టల్ మహాద్వారంలో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా తత్కాలికంగా పత్తి కొనుగోలు నిలిచిపోయినట్లు వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండా గోపిక జితేంధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్య నివృత్తి అనంతరం పత్తి కొనుగోలు పునఃప్రారంభం అవుతాయని వ్యవసాయ మార్కెట్ శాఖ వారు తెలిపారు. ఈ సమస్యపై పోలీస్ శాఖ , రెవెన్యూ శాఖ వారు ఆరా తీశారు.

## పురుడు పోసిన 108 సిబ్బంది



**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావ్‌పేట గ్రామానికి చెందిన మద్దెల ప్రత్యూష పురిటి నొప్పులు రావడంతో సోమవారం రాత్రి11:30 నిమిషాలకి 108కి కాల్ చేయగా తక్షణమే 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషీయన్ అనిల్, ఫైలెట్ కిషన్‌లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. మార్గ మధ్యలో నే ప్రత్యూష కి పురిటి నొప్పులు ఎక్కువ రావడంతో అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేయగా ఆడపిల్లకి జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# మహిళ కళ్లలో కారం కొట్టి చోరీకి యత్నం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** మహిళ కళ్లలో కారం కొట్టి గొలుసు చోరీకి యత్నించిన మరో మహిళను స్థానికులు చితకబాదారు. బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. కాలనీకి చెందిన స్వప్న ఇంట్లోనే చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. శోభ అనే మహిళ చీరలు కొనే నెపంతో ఇంట్లోకి వెళ్లి కొద్దిసేపు చీరలు కొంటున్నట్లు నమ్మించి వెంట తెచ్చుకున్న కారం పొడిని స్వప్నపై చల్లింది. అనంతరం ఆమె మెడలోని చైన్‌లాగేందుకు యత్నించింది. దీంతో స్వప్న కేకలు వేయగా అక్కడే ఉన్న రూ.40 వేల నగదుతో పారిపోతుండగా స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. దేహశుద్ధి చేసిన అనంతరం పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటనారాయణ తెలిపారు.

# బాధితుడికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్ గ్రామంలో బాధితుడికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.30వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం అందచేశారు. ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్ గ్రామానికి చెందిన మేకల్వార్ గంగారాంకు కాలు విరిగి నొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. ఆర్థిక పరిస్థితులు బాగలేక పోవడంతో సీఎంఆర్‌ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు చెక్కు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, మండల ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లెందుల రంజిత్ గౌడ్, మండల నాయకులు చేపూరి శ్రీనివాస్ గౌడ్, కుంట శ్రీనివాస్, సంతోష్ గౌడ్, దేగం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన




**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధిపై శాహిస్తా ఫిర్దౌస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐఎల్‌సి సీనియర్ టీబీ సూపర్‌వైజర్ ఆశయ్ హాజరయ్యారు. ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎంలకు, సూపర్‌వైజర్‌లకు టిబివ్యాధిపై అవగాహన కల్పించారు. 18 ఏం డ్లు నిండిన వారికి వ్యాక్సిన్ ఇవ్వడం, ఇచ్చి న వారి పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. టీబీ వ్యాధికి ఇచ్చే మందులపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, దేవేందర్, జీవమ్మ,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన



**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిజామాబాద్, క రీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు స ంబంధించిన పోలింగ్ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిపిఒ, మ్యాన్ పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాస్ చారి సూచించారు. ఎలాంటి సందేహా లు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఒపిఒలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో కి సెల్‌ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చే శారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకుని పో లింగ్ ప్రక్రియ ముగిసన తరువాత కరీంనగర్‌లోని రిసెప్ష న్ సెంటర్‌లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పే పర్లు, బ్యాలెట్ బాక్సులను పిఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజె ంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పిఒలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూని వేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పిఒలు, ఎపిఒలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పిఒలు మొత్తం 42 మంది, ఎపిఒలు 42, ఒపిఒలు 97, మైక్రో అబ్జర్వర్స్17, కేటాయించగా, కామన్ పోలింగ్ కేంద్రాలు 07, జనరల్ పోలింగ్ కేంద్రాలు 27 ఏర్పాటు చేయనున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో డిడబ్ల్యు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మి రాజం, పిఒ, ఎపిఒ, ఒపిఒలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లో టాస్క్ ఫోర్స్ ఒఎస్‌డి శ్రీధర్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు,నిర్వహించారు.లక్షణచందా, ఖానాపూర్,సోన్,నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు.నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు.పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు.అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతన పాటించాలని తెలిపారు.ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి,అధికారులు శేఖర్ రెడ్డి,లక్ష్మ య్య,శ్రీనివాసరావు,సుదర్శన్ రెడ్డి,ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా కార్మికులను తొలగించొద్దు..




**ప్రజాపక్షం/నేరడిగొండ :** జాతీయ రహదారి 44పై పని చేస్తున్న టోల్ ప్లాజా కార్మికులను రోడ్డు,టోల్ ప్లాజా,కాంట్రాక్టులను ఇతర కంపెనీలకు ఇచ్చి టోల్ ప్లాజా లలో పని చేస్తున్న కార్మికులను తొలగించవద్దని గత కొన్ని రోజులుగా కార్మికులు చేస్తున్న వినతులకు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్,నేరడిగొండ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో మెమోరండం సమర్పించగా ఈ విషయమై మంగళవారం ఎంపీ నగేష్ స్పందిస్తూ ఎన్ హెచ్ ఎఐ అధికారులను కలిసి కార్మికులను తొలగించవదని ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని తొలగించినట్టయితే వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నదని ఎంపి రఘునందన్ తో కలిసి ఎన్ హెచ్ఎఐ అధికారులకు సమస్యను పరిష్కరించాలని మెమోరండం ఇచ్చారని బిజెపి మండల కన్వీనర్ సాబ్లె సంతోష్ సింగ్ తెలిపారు.

# విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** టి.సాట్ టివి ఛానల్లో ప్రసారమవుతున్న గౌరవ సెక్రెటరీ మేడం ముఖాముఖి కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమంజులాపూర్ లో పదవ తరగతి విద్యార్థులతో వీక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా గౌరవ విద్యాశాఖ కార్యదర్శి రాష్ట్రంలోని విద్యార్థులు అందరూ ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వాయాలి అని సూచించారని ఆయన తెలియజేశారు.జిల్లాలో ఈ.సం.పదవ తరగతి పరీక్షలు వ్రాసే 9127 మంది విద్యార్థులు అన్నీ విషయాలను క్షుణ్ణంగా సాధన చేసి,ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మానసికంగా దృడంగా ఉండి,ప్రశాంత చిత్తంతో పరీక్షలు వ్రాసి విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి పాల్గొన్నారు.

# మట్కా నిర్వాహకుడికి జైలుశిక్ష



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** గతనెల జనవరి 20న ఆర్మూర్‌లోని ఆదర్శ నగర్‌లో మట్కా ఆడుతున్నారన్న సమాచారంతో ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో దాడిచేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 28 వేలు, మూడు సెల్‌పోన్లు జప్తుచేసి వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఫిబ్రవరి 11వతేదీ మంగళవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట చార్జ్ ఫైల్ చేసి హాజరుపరుచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర, ఏ.1 గుజరాతి గోవర్ధన్ ఇంట్లో మట్కా నిర్వహించినందుకు ఏడు రోజుల సాధారణ జైలుశిక్షతోపాటు రెండువేల రూపాయల జరిమానా విధించారు. మిగిలిన వారిని రాచర్ల నర్సయ్య, శేఖర్, మందాల రాజారాం, ఆటో మహేశ్, షేక్ వలి లకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్టు ఆయన పేర్కొన్నారు.

# రామాలయానికి విరాళం అందజేత



**ప్రజాపక్షం /మాక్లూర్ :** మాక్లూర్ మండలంలో గుంజిలి గ్రామంలో రామాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా చిక్లి కురుమ సంఘం సభ్యులు 5001 విరాళంగా అందజేశారు. గుంజిలి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూరోల్ల సతీష్, అంగర రాజన్న, పెద్ద మంద ఎర్రన్న, భుజంగం, ముత్యం, భోజన్న, లింగం, గుంజిలి గ్రామస్తులు, గోపు రంజిత్, సంజీవ్ పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం: గడుగు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని మాచునూరు గ్రామంలోని 25వ పాత పంటల పండగ ముగింపు వేడుకలలో రైతు కమీషన్ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై రైతులనుద్దేశించి రాష్ట్ర రైతు మిషన్ సభ్యులు గడుగు గంగాధర్ మాట్లాడారు. రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటదని నమ్మిన గొప్ప వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరి వ్యక్తులకు జైలు శిక్ష, 24 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 26 మందికి ట్రాఫిక్ ఎసిపి నారాయణ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్సై చంద్రమోహన్ ఫిబ్రవరి 11న కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందు హాజరుపర్చగా 24 మందికి రూ. 36000 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఆది నారాయణ తండ్రి గుమ్మయ్య, ఈర్నాల సాయిలుకు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.



## నాయీబ్రాహ్మణ సంఘం నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల పట్టణ నాయిని బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు పెండెం గంగారాంను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. గంగారాం ఇటీవల కాల్ ఫ్యాక్చర్ కాగా ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరో గ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట జగిత్యాల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, మాజీ కౌన్సిలర్ ముత్తినేని వెంకట్, రమేష్ ఉన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** కోళ్ళకు వైరస్ సోకుతుండటంతో ప్రజల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని తెలంగాణ ప్రభుత్వం సూచించింది. మంగళవారం జిల్లా కలెక్టర్లకు ప్రజా ఆరోగ్యం దృష్యా కోళ్ళకు వైరస్ సోకుతుండటంతో ప్రజలు అనారోగ్యం, వైరల్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యాధికారులు చెబుతున్నారు. కోళ్ళు కూడా మృత్యువాత పడుతుండటంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు చికెన్ ధరలు తగ్గినా మార్కెట్ లేకపోవడంతో మాంసం అమ్మేవారు తీవ్ర నష్టాలకు గురిఅవుతున్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆరోగ్యనిపుణులు కోరుతున్నారు.

## పిహెచ్‌డిలో సీటు సాధించిన నందిని



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన గడ్డం నందిని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటిలో పిహెచ్‌డిలో సీటు సాధించింది. గ్రామంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన గడ్డం చిన్న రాజం అంజమ్మల కుమార్తె అయిన నందిని చిన్నతనం నుండి చదువుల్లో రాణిస్తూ పిహెచ్‌డిలో సీటు సాధించడం పట్ల గ్రామస్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం నందిని సోదరుడు సిద్ధార్థ ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా ఎస్సీ కేడర్‌లో పిహెచ్‌డిలో మొదటి ర్యాంకు సాధించగా, నందిని సైతం సీటు సాధించడంతో కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో రైతన్నకు ఉపయోగపడే నూతన పరిశోధనలు చేసి స్ఫూర్తినివ్వాలని యువ న్యాయవాది ఎరా రమేష్ అభినందనలు తెలిపి ఆకాంక్షించారు.

# ఉన్నత విద్య కాషాయీకరణకు బిజెపి కుట్ర

* కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
* ఎఐఎస్ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఉన్నత విద్యను కాషాయీకరణ చేసే కుట్రలను విద్యార్థులు తిప్పికొట్టాలని, ఓ వైపు ఇప్పటికే కేంద్రం జాతీయ నూతన విద్యా విధానం 2020 పేరుతో మరోవైపు నేడు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) 2025 జారీ చేసిన ముసాయిదా డ్రాఫ్ట్ ఇది ఉన్న విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలని, రాష్ట్రంలోని అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడం అంటే విద్యారంగం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో విద్యార్థులు అర్థం చేసుకుని తమ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎఐఎస్ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్ఎఫ్ఐ నుండి ఎఐఎస్ఎఫ్‌లోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారికి సిరిసిల్ల ఆ జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్‌లో ఎఐఎస్ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుకసిరెడ్డి మణికంఠ రెడ్డి ఏఐఎస్ఎఫ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 10శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతున్నారని అన్నారు.

నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్సిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడం కోసమే యుజిసి 2025 సవరించిన నియమాలు వైస్ చాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కడారి రాములు, పంతం రవి, మంద సుదర్శన్, విద్యార్థి నాయకులు మంద అనిల్ కుమార్, కుర్ర రాకేష్, పెండల ఆదిత్య, వికృతి అరవింద్, పల్లి శ్రీకాంత్, పుట్టి సాత్విక్, దొంతి అరుణ్, కత్తి పవన్, పాటి సన్నీ, గడ్డమీది అభిలాష్, గొంటి రాహుల్ తదితరులు ఉన్నారు.

# దేవాలయ పవిత్రతకు భంగం కలగకుండా బోర్డు ఏర్పాటు

అంబారిపేట గ్రామస్తులు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే దేవాలయం వద్ద బోర్డును ఏర్పాటు చేశామని, ఏ మతాన్ని గానీ, వ్యక్తులను గానీ కించపరచాలనే ఎలాంటి ఉద్దేశం తమకు లేదని అంబారిపేట గ్రామస్తులు స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు అన్య మత ప్రచారం నిషేధం అంటూ బోర్డు ఏర్పాటు చేయగా ఆ బోర్డును తీసివేయాలంటూ ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ బోర్డును తొలగించాలని గ్రామస్తులపై ఒత్తిడి చేయడంతో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామస్తులందరూ అధికారుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొంతమంది క్రిస్టియన్ మత ప్రచారకులు వచ్చి గ్రామానికి చెందిన మహిళలను, వృద్ధులని మతం మారాలంటూ ప్రలోభాలకు గురి చేస్తూ ఒత్తిడి తెచ్చారని, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని గ్రామం నుండి పంపివేశామని గ్రామస్తులు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అంబారిపేట గ్రామ సర్పంచ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పవిత్రమైన దేవాలయం కొండపై గుర్తుతెలియని వ్యక్తులు సిలువ గుర్తు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయంలో కూడా వివాదం చెలరేగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పవిత్రమైన ఆలయం వద్ద అన్యమత ప్రచారం, అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదనే ఉద్దేశంతో తాము ఈ బోర్డును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. గ్రామస్తుల మనోభావాలకు వ్యతిరేకంగా కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల నుండి తమ దేవాలయాన్ని, గ్రామాన్ని రక్షించుకోవడం తమ అందరి బాధ్యత అని ఈ విషయాన్ని అధికారులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న హిందూ సంఘంనాయకులు అక్కడికి చేరుకొని సంఘీభావం అంబారిపేట గ్రామస్తులందరికి సంఘీభావం తెలిపారు. అంబారిపేట మాజీ సర్పంచ్ గంగాధర్, హిందూ సంఘంనాయకులు జిట్టవేణి అరుణ్ కుమార్, వేముల సంతోష్, లింగంపేట శ్రీనివాస్, అంకార్ సుధాకర్, , గాజోజు సంతోష్, అంబారిపేట గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి పట్టణాభివృద్ధికి సహకరించాలి

* బల్దియా కమిషనర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక అభివృద్ధికి పట్టణ ప్రజలు సహకరించాలని బల్దియా కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ ప్రకటన ద్వారా కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణం దినదినాభివృద్ధి జరుగుతుండగా స్థానికులకు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించేలా పశువుల యజమానులు వాటిని రోడ్లపై వదిలివేయడంతో తరచు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలు విజ్ఞప్తులు వచ్చాయని, దీనిపై చర్యలలో భాగంగా ధర్మపురి మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి ఆదేశాలతో పశువుల కోసం బందెల దొడ్డి ఏర్పాటు చేసి తరలించామన్నారు. యజమానులకు మొదట 500 జరిమానా విధించామని, మళ్లీ సమస్య పునరావృతం అయితే పశువులను గోశాలకు తరలిస్తామన్నారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య ఏర్పడకుండా రెండు నీటి ట్యాంకర్లు కొనుగోలుకు స్పెషల్ ఆఫీసర్ ఆమోదం పొందినట్లు చెప్పారు. అలాగే ప్లాస్టిక్ రహిత ధర్మపురిగా మార్చేందుకు ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు ప్రతి రోజు తనిఖీలు జరుపుతామని పేర్కొన్నారు.

ఇంటి పన్నులు, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, వసూళ్ల నిమిత్తం ప్రత్యేకంగా 7 బృందాలను ఏర్పాటు చేసి వంద శాతం పన్నుల వసూలుకు ప్రణాళిక రూపొందించినట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా అన్ని వీధుల్లో ఫాగింగ్ చేస్తామని, పారిశుధ్య చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నామని, ప్రజలు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమిషనర్ శ్రీనివాస్ కోరారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండల కేంద్రంలో పారిధశుద్ధ్యంపై ప్రత్యేకంగా కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గోవర్ధన్, మండల వైద్యాధికారి ప్రియాంక, కార్యదర్శి చంద్రశేఖర్, ఎపిఒ సులోచన రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం / కోనరావుపేట :** భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్‌కార్ బాలాజీ, ఆధ్వర్యంలో టీచర్ అండ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్‌ల కొరకై జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని ధర్మారం, గ్రామంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇన్‌చార్జీలను నియమించారు. టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు ఎడ్ల సుధాకర్, చింతల పర్శరాములు, కోశాధికారి మైలారం వెంకటేష్, కార్యదర్శి వేల్పుల తిరుపతి, కార్యవర్గ సభ్యులు అనవేని రాములు, లక్ష్మీ నారాయణ, ముష్టం శ్రీనివాస్, బొల్లారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ సభ్యులకు సన్మానం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్రెస్‌క్లబ్ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో గుండారపు కృష్ణారెడ్డి, ఆత్మీయ సన్మానం చేశారు. మంగళవారం జడ్పీటిసి కార్యాలయం వద్ద చీటిలక్ష్మణ్‌రావు మాట్లాడుతూ మండల జర్నలిస్టులు ఏకతాటిపై నిలబడి క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు గౌరీశంకర్ అధ్యక్షతన హాజరుకాగా నూతనంగా ఏర్పాటు చేసుకున్న క్లబ్ మిత్రులకు బిఆర్ఎస్ పార్టీ తరపున సహాయ సహకారాలు పార్టీలో ఉన్నా లేకున్నా ఉంటాయని జర్నలిస్టులందరిని అభినందించారు. మర్యాద పూర్వకంగా శాలవాలతో జడ్పీటిసి, సింగిల్విండో చేతుల మీదుగా సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రిపోర్టర్లు ఉన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**ప్రజాపక్షం/కోరుట్ల :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పండిట్ దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు హాజరయ్యి మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ సేవలను కొనియాడారు. పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్, విగ్రహ వ్యవస్థాపకులు కైరకొండ రాజేశం, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్,పట్టణ కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయి చంద్, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అర్చకులపై దాడి దురదృష్టకరం

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** హైదరాబాదులోని ప్రసిద్ధిగాంచిన చిలుకూరి బాలాజీ దేవాలయంలో అర్చకులు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరమని చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన వేముగంటి శశిధర్ శాస్త్రి అన్నారు. దైవ సేవలో నిమగ్నమైన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రంగరాజన్‌ను బెదిరించి దాడి చేయడం అమానుషమని ఖండించారు. అర్చక ఉద్యోగులపై అసభ్యకరంగా మాట్లాడిన దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన వారిని వెంటనే కఠిన చర్యలు చేపట్టి శిక్షించాలని, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అఖిల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/తిమ్మాపూర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ అఖిల ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. చిన్న వయస్సులోనే ఆమె పరమదించడంపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, పార్టీ నాయకులు బుర్ర శ్రీధర్, కెక్కెర్ల శ్రీనివాస్, హరీష్, రాజు, సతీష్, కూకట్ల బక్కయ్య, అచ్యుత్ తదితరులున్నారు.

# ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ మంగళవారం రోజున హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని అన్ని వైద్య సేవలు అన్ని పేషంట్లకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేశారు. ఎన్సిడి వార్డును సందర్శించి హైపర్‌టెన్షన్ డయాబెటిస్ రోగులకు సరైన మందులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. లేబర్ రూమ్ ఆపరేషన్ థియేటర్లు సందర్శించి ప్రసవాలను ఈ మధ్య గణనీయంగా తగ్గాయని తిరిగి పెంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రాంతీయ ఆసుపత్రిల యందు అన్ని సౌకర్యాలను కల్పించి వైద్యాధికారులను తగిన వైద్య సిబ్బందిని



నియమించారని వారందరూ పేద ప్రజల ఆరోగ్యం కొరకు నిరంతరం శ్రమించాలని ఆయన చెప్పారు. ఆసుపత్రిలోని కొన్ని విభాగాల సిబ్బంది పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని ఆయన చెప్పారు. వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియామకాలు, యూనియన్ గుర్తింపు కోసం

# ఎల్ఐసి ఉద్యోగుల ధర్నా



**ప్రజాపక్షం/కరీంనగర్:** భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసిలో వెంటనే క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, అదే విధంగా ఎమర్జెన్సీ సమయంలో రద్దు చేసిన యూనియన్ గుర్తింపును పునరుద్దరించాలని ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వామన్ రావు డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయిలో యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డివిజనల్ మేనేజర్ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా డివిజనల్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలలో వ్యాపారం మూడు రెట్లు పెరిగినప్పటికీ సిబ్బంది బాగా తగ్గిపోయారని, ఫలితంగా సిబ్బందిపై అదనపు భారం పడుతున్నదన్నారు. పాలసీదారులకు మరింత మెరుగైన సేవ అందించడం కోసం క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ కేడర్లలో వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో యూనియన్లకు ఎన్నికలు నిర్వహించి గుర్తింపును ఇచ్చారని, ఎమర్జెన్సీ టైంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భావ ప్రకటన చేసినందుకు రద్దు చేసిన గుర్తింపును ఇప్పటి వరకు తిరిగి ఇవ్వకపోవడం చాలా గర్హనీయమన్నారు. ఉద్యోగులలో దాదాపు 90 శాతం సభ్యత్వం ఉన్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని, లేని పక్షంలో పోరాటాలు ఉదృతం చేసేందుకు సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. డివిజనల్ నాయకులు సూర్యకళ, బసవేశ్వర్, అనుపమ, శ్రీలత, డివో యూనిట్ నాయకులు మహేష్, ప్రభాకర చారి, బ్రాంచ్ వన్ నాయకులు డి.శ్రీనివాస్, బి.శ్రీనివాస్‌లతో పాటు డివిజనల్ ఆఫీస్ బ్రాంచ్ వన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిరిసేడులో మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో మండలంలోని సిరిసేడు సబ్ సెంటర్‌లో మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. రక్తపరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలతో పాటు ఇతర ఉచిత నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్



స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, మూత్ర నాలా ఇన్ఫెక్షన్ తదితర పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హిమజ, డాక్టర్ కళ్యాణ్, సిహెచ్‌వో శ్యామల, మానస, ఏఎన్‌ఎంలు సత్యమ్మ, రజిత, ఆశ తదితరులున్నారు.




## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి ప్రచారం

**ప్రజాపక్షం/శంకరపట్నం :** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు సొంత డబ్బులతో పంపిణీ చేసిన సామాజిక సేవకుడు అంజిరెడ్డి అని, అలాంటి వ్యక్తిని ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు సంగప్ప, మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, నరేందర్, అశోక్, జైపాల్, రాసమల్ల శ్రీను, కుమార్ యాదవ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, సారయ్య, సాగర్ తదితరులున్నారు.

## పట్టభద్రుల ఎన్నికల బరిలోకి దిగడం లేదు: డా.హరికృష్ణ రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణా రెడ్డి స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలో డాక్టర్ల కొరతను పరిగణలోకి తీసుకుని ఉన్నతాధికారులు తన రాజీనామా లేఖను ఆమోదించలేదని తెలిపారు. తన రాజీనామాపై హైకోర్టును ఆశ్రయించి వారం రోజుల



పాటు న్యాయపోరాటం చేసినప్పటికీ ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకూల తీర్పు రాకపోవడంతో ఈ సారి పట్టభద్రుల ఎన్నికల్లో బరిలోకి దిగాలని తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించేందుకు సిద్దమయ్యానని, కలుషిత రాజకీయాల ప్రభావంతో ప్రస్తుత పరిస్థితుల్లో స్పందించలేకపోయానని పేర్కొన్నారు. సమాజానికి విశ్వసనీయమైన, పారదర్శకమైన సేవలను అందించడమే తన ప్రధాన లక్ష్యమని, దీనిపై తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మంథని డిఎల్పిఓ సతీష్ కుమార్

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలం జల్లారం గ్రామంలో మంగళవారం పారిశుధ్య పనులను మంథని డిఎల్పిఓ కె.సతీష్ కుమార్ పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులనీ, పారిశుధ్య పనులనీ సందర్శించారు. గ్రామములో జరుగుచున్న శానిటేషన్ పనులను పరిశీలించి, పరిశుద్ధ పనులు నిర్లక్ష్యం చేయవద్దని ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని, అలాగే 100%ఇంటి పన్నులు ఈ నెల 15 తేదీ వరకు వసూలు చెయ్యాలని ఆదేశించారు. ఎస్ డబ్ల్యూఎం, షెడ్ నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా నిర్వహించవలెనని ఆదేశించినారు. మరియు నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయవలెనని 100 శాతం మొలకెత్తే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి , సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి నజుమా సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాలలో నాణ్యమైన విద్య

### జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల ప్రచారం

**ప్రజాపక్షం/గంగాధర:** అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యా, ఉపాధి నైపుణ్యాల కోసం కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ అటనామస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో చేరాలని అడ్మిషన్ల బృందం బాద్యులు, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా.ఎం.మల్లారెడ్డి గంగాధరలోని వివిధ జూనియర్ కళాశాలల్లోని ఇంటర్ విధ్యార్థులను కోరారు. ఎస్సారార్ కళాశాల అడ్మిషన్ల బృందం డా.ఎం.మల్లారెడ్డి ఆద్వర్యంలో సభ్యులు డా.చిలువేరి ప్రవీణ, ఎ.స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి.వెంకటేష్‌లు గంగాధర మండలంలోని ఆదర్శ , గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి విధ్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. రెండు కళాశాలల




ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందంతో కలిసి గోడ పత్రికను, అడ్మిన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఎస్సారార్ కళాశాల 68 సంవత్సరాల సుదీర్ఘ ఘన చరిత్ర గలదన్నారు. నాక్ ఏ గ్రేడుతో పాటు అటనామస్ హోదా కలిగిన అతి పెద్ద కళాశాల అని తెలిపారు. కళాశాల 36 డిగ్రీ కోర్సులను, 11 పిజి కోర్సులతో పాటు విధ్యార్థుల ఆసక్తికనుగుణంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులనందిస్తుందన్నారు. ఈ సంధర్బంగా అధ్యాపక బృందాన్ని ఎస్సా



రార్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కలువకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్, టి.రాజయ్య, దోస్త్ సమన్వయకర్త డా.ఆర్.రామకృష్ణలు అభినందించారు. బృందం సమన్వయకర్త డా.ఎం. మల్లారెడ్డి, డా.సిహెచ్ ప్రవీణ్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, గంగాధర జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ గోపాల్, ఎ.స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి.వెంకటేష్, అధ్యాపకులు మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి, రవి, ఇందూర, ఇందిర, విధ్యార్థులున్నారు.



## ఫెర్టిలైజర్ సీడ్స్ దుకాణాలు తనిఖీలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాం పూర్ మచ్చుపేట, ముత్తారం గ్రామాల్లోని ఫెర్టిలైజర్స్,సీడ్స్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనూష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా షాపులలోని రికార్డులను పరిశీలించారు.నాణ్యతగల ఎరువులను మాత్రమే అమ్మాలని ఎమ్మార్పీ ధరల కంటే మించి అమ్మరాదని తెలిపారు.

## మండల ప్రత్యేక అధికారిగా సురేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రత్యేక అధికారిగా మంథని ఆర్డిఓ సురేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మండల ప్రత్యేక అధికారిగా పని చేసిన కాలిందిని మరో చోటికి ప్రత్యేక అధికారిగా వెళ్లగా ఇక్కడికి ఆర్డిఓ ప్రత్యేక అధికారిగా అధికారుల ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. కాగా వారికి ఎంపీడీవో సురేష్ ఎంపీడీవో సిబ్బంది స్వాగతం పలికారు. సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## గుడుంబా విక్రయదారులు బైండోవర్



**ప్రజాపక్షం/ముత్తారం :** గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, పారుపల్లి, మైదంబండ గ్రామానికి చెందిన వారు గుడుంబా అమ్ముతూ పట్టుబడగా ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ముందు హాజరు పరిచారు. దాంతో రూ.లక్ష పూచీకత్తుపై విడుదల చేశారు. తిరిగి మరలా గుడుంబా అమ్మి బైండోవర్‌ఉల్లంగించినందుకు నోటీసులు ఇచ్చారు. ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ ఇకముందు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసినా, అమ్మినా ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు.

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం గ్రామాల్లో మంగళవారం డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి (టిబి) నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా దగ్గు దమ్ము తో బాధపడుతున్న అనుమానిత వ్యక్తుల నుండి "తెమడ" నమూనాను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ టీబీ సోకిన వ్యక్తులు దగ్గినప్పుడు వెలువడే తుంపర్లు గాలి ద్వారా వ్యాపించే వ్యాధి అని, కనుక ఇది నిర్ధారణ అయిన వారు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదని, దీని వలన ఇతరులకు త్వరగా ఈ టీబి వ్యాపిస్తుందని, ముఖ్యంగా వ్యాధి గ్రస్తుల వద్దకు చిన్న పిల్లలను ఉంచ వద్దని, వారికి ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న కారణంగా ఇది వారికి త్వరగా వ్యాపిస్తుంది అని తెలిపారు. లక్షణాలు జ్వరంతో మొదలై,రెండు నుండి మూడు వారాల వరకు క్రమం తప్పకుండా దగ్గు వస్తుంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకుని, ఒకవేళ టీబీగా నిర్ధారణ ఐతే క్రమం తప్పకుండా ఆరు నెలలు పాటు మందులు వాడాలని టెక్నీషియన్ డాక్టర్ సూచించారు. వ్యాధి చూసిన వారికి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇస్తారని, వాడాల్సిన విధానం గురించి, టీ బి నిర్ధారణ అయిన తర్వాత తీసుకోవాల్సిన పోషక ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరవై మంది దగ్గర నుండీ తెమడ శాంపిల్స్ సేకరించి ట్రూ నట్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీ మనీ, బొల్లం దీప్తి, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్, ఏఎన్ఎం పుష్పలత, ఎస్‌టిఎస్ వరలక్ష్మి, వైద్య సిబ్బంది లతా కల్పన, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండల నూతన తహశీల్దార్ గా పి.సుమన్ ఇటీవల విధుల్లో చేరగా బీఆర్ఎస్ పార్టీ మండల శ్రేణులు తాసిల్దార్ ను మంగళవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మండలంలో గల స్థితిగతులపై తహశీల్దార్‌కు వివరించి సామాన్యులకు పైరవీలకు తావులేకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు తహశీల్దార్‌ను కోరారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటానని, పారదర్శకంగా పనులు చేపడతానని వివక్షకు తావుండదని ఈ సంధర్భంగా తాసిల్దార్ బీఆర్ఎస్ శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, గద్దల శంకర్, మాజీ సర్పంచ్‌లు బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, పాశం ఓదెలు, మైదం కుమార్, మాజీ ఎంపీటీసీ రొడ్డ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్, నాయకులు కొండవేన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన డైరెక్టర్లను సన్మానించిన టిబిజికెఎస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన ఇద్దరు డైరెక్టర్లను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ నాయకులతో కలిసి హైదరాబాదులోని సింగరేణి భవన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ ఆపరేషన్ గా ఎన్నికైన ఎల్.వి సూర్యనారాయణ మరియు ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ గా నియమింపబడిన కొప్పుల వెంకటేశ్వర్లు ను వారి చాంబర్లలో కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణిలో నెలకొన్న ప్రస్తుత విపత్కర పరిస్థితులను మరియు కష్టకాలంలో ఉన్న పరిణామాలను కొత్త డైరెక్టర్లకు ఉన్న అపార అనుభవంతోనైపుణ్యంతో అధిగమించి సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆకాంక్షించారు. కార్మికుల కష్టాలు మరియు గనులలో ఉన్న సాధక బాధకాలు, విద్యుత్ డిమాండ్ రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న పరిస్థితులకు తగ్గ ప్లానింగ్ తో కంపెనీ పేరు ప్రఖ్యాతలు ఇనుమడించేలా నిర్ణయాలు తీసుకుంటారని ఆకాంక్షించారు. విద్య ,వైద్యం ,సంక్షేమం విషయంలో మరింత శ్రద్ధ వహించాలని డైరెక్టర్లను ప్రత్యేకంగా కోరారు .కొత్త ప్రాజెక్టులను వీలైనంత తొందరగా ప్రారంభించి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలను అమలు చేయాలని కోరారు. ఆయన వెంట యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు ఉన్నారు.

# ఎన్పీడీసీఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఇ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌పిడిసిఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ను ఎస్ ఈ మాధవరావు మంగళవారం ఆవిష్కరించారు. అలాగే జిల్లాలోని 14 మండలాల్లో పనిచేస్తున్న మైనార్టీ ఉద్యోగులు ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్ తో పాటు డైరీని ఆయన ఆవిష్కరించారు. ఆయా డైరీ క్యాలెండర్లను ఎస్ ఈ కార్యాలయంలో డి ఈ టెక్నికల్ రవీందర్ కు ఎకౌంట్స్ ఆఫీసర్ లక్పతి, ఏడి కమర్షియల్ సుగుణయ్య, ఏఈ కమర్షియల్ ఆఫ్రీన్, డి ఈ ఆపరేషన్ పెద్దపల్లి తిరుపతి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మైనార్టీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల అధ్యక్షుడు సయ్యద్ అబ్జాల్, కార్యదర్శి ఎం ఏ రహీం, డివిజన్ అధ్యక్షుడు తహసీన్, డివిజన్ కార్యదర్శి, అహ్మద్ షరీఫ్, మంథని డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, కార్యదర్శి జహంగీర్, సయ్యద్ శంషొద్దీన్, షేక్ అబ్దుల్ మతీన్, మహమ్మద్ మునీర్ అలీ, ఏ ఈ సైపుద్దీన్ ఏ ఈ, ముబార్షిత్, షారుక్, ఎండి వసీమ అలీ, అలిముద్దీన్, పఠాన్, మహమ్మద్ షఫి, సయ్యద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన డైరెక్టర్లను సన్మానించిన ఏఐటియుసి నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన ఇద్దరు డైరెక్టర్లను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు మంగళవారం రోజున హైదరాబాదులో డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు లను కలిసి వారికి శాలువా కప్పి సన్మానించి, పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడకు, కార్మికుల సంక్షేమం కొరకు, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ లను కోరారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కి విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన రౌతు రితిష అనే విద్యార్థి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ జాతీయ స్థాయి స్కాలర్షిప్ కు ఎంపిక అయిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డా కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ప్రతిభ గల విద్యార్థులకు మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్య, అక్ష్యరాస్యత విభాగం, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2008 నుండి ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదవ తరగ నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఉపకార వేతనం అందజేస్తారని తెలిపారు.2024 నవంబర్ 24న జరిగిన పరీక్షల ఫలితాలు విడుదల కావడంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని రౌతు రితీష జాతీయ ఉపకార వేతన పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి ఎంపిక అయినట్లు వివరించారు.ఆదర్శపాఠశాల విద్యార్థి ఎంపిక కావడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు, విద్యార్థి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల అధ్యాపక , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కరాటే అర్హత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని లక్ష్మీ నరసింహా గార్డెన్‌లో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్టులను మంగళవారం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం నుంచి సుమారు 250 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు శిక్షకుడు ఒడ్డెపల్లి సురేష్ తెలిపారు. విద్యార్థులకు గోదావరిఖని ఎసీపీ మడత రమేష్, విఎస్‌కెఎఐ గ్రాండ్ మాస్టర్ ఆర్.మల్లిఖార్జున్‌గౌడ్, ఛైర్మన్ సదాశివుడు, రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్, స్పెషల్ బ్రాంచి ఎస్ఐ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసీఫ్‌పాషాలు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శిక్షకులు బోయపోతు రాము, ఒడ్డెపల్లి నవీన, ఓర్సు లక్ష్మణ్, కోహిళల మహేష్, రొడ్డ అక్షిత్, ముదంగుల గణేష్, సుద్ధమల్ల నిఖిల్, పెగడపల్లి అశోక్‌లు పాల్గొన్నారు.



# మందమర్రి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ – డ్రైవర్ మృతి

**ప్రజాపక్షం/ మందమర్రి :** మండలంలోని పులిమడుగు గ్రామ సమీపంలో, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నేషనల్ హైవే అథారిటీ తరపున హైవే మధ్య చెట్లకు నీరు సరఫరా చేస్తుండగా, వేగంగా వచ్చిన లారీ నీళ్ల ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో నీళ్ల ట్యాంకర్ రోడ్డుపై నుంచి ఎగిరి హైవే రెండో వైపుకు పడిపోగా, డ్రైవర్ కనకయ్య (40, కన్నాల బసంత్ నగర్) తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ప్రమాదం కారణంగా హైవే మొత్తం ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోగా, సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ హుటాహుటిన చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పోలీసుల విచారణలో ఢీకొట్టిన లారీ డ్రైవర్ మాదాసు తిరుపతిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ తహసీనొద్దీన్




**ప్రజాపక్షం/ దండేపల్లి :** చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని దండేపల్లి నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీనొద్దీన్ అన్నారు. మంగళవారం రోజున పోలీస్ స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఎవరు అనవసరంగా తిరగవద్దని, యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, తల్లిదండ్రులు, యువతులు, మహిళల పట్ల ఎవరైనా దురుసుగాను, అసభ్యంగాను ప్రవర్తించిన చట్ట రీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని, ఇందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# నేటి నుండి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** జాతరలు గిరిజన సంస్కృతిలో అంతర్భాగం. అవి వారిలో ఆధ్యాత్మికత, సాంస్కృతిక వారసత్వం, సామాజిక బంధాలను బలోపేతం చేస్తాయి. ఈ క్రమంలో కోరిన కోర్కేలను తీర్చే వనదేవత జాతరకు సర్వం సిద్ధమైంది. కుమ్రం భీం కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు పంప్ హౌజ్ వద్ద నిర్వహించే మినీ మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తజనం వన దేవతలకు మొక్కలు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. జాతరను ఈనెల 12 నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. జాతరకు కాగజ్‌నగర్ పట్టణం నుండే కాకుండా నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మ వారికి తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద జాతర నిర్వహిస్తారు. గత ఏడాది పెద్ద జాతర నిర్వహించిన నేపథ్యంలో ఈ ఏడాది మినీ జాతరను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయం ప్రాంగణంలోని గద్దెలకు నూతన రంగులు వేసి అలంకరించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణ చేపట్టారు. ఫిబ్రవరి 12వ తేదీ బుధవారం నుండి జాతర ప్రారంభం అవుతుంది. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నిర్వహణ కమిటి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం కుటుంబ సమేతంగా భక్తులు తరలి వచ్చి అమ్మవార్లకు బంగారం, వస్త్రాలు వడి బియ్యం, సమర్పించి ముందస్తు మొక్కలు చెల్లించుకున్నారు.

# పథకాలను ఎర చూపి భూములు లాక్కునే ప్రయత్నం

## బీజేపీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ మేడిపల్లి శివారులో గల భూములను లాక్కునే ప్రయత్నంలో భాగంగానే, రత్నాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఈ నాలుగు అభివృద్ధి పథకాలను ఎరగా చూపిస్తూ గ్రామ రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారనీ మంగళవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. ఇది ఒకవేళ అబద్ధమైతే కాంగ్రెస్ నాయకులు భూములు ఎక్కడికి పోవు అని హామీ ఇస్తూ ప్రెస్ నోట్ విడుదల చేసే దమ్ముందా అని అయన డిమాండ్ చేసారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నామని ప్రకటిస్తే, కేవలం రత్నాపూర్ గ్రామానికి 330 పైచిలుకు కేటాయిస్తే మంథని నియోజకవర్గంలోని మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో నాయకులు చెప్పగలర. రత్నాపూర్ గ్రామానికి చెందిన దళితులు మరియు గ్రామ రైతులు గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము సాగు చేసుకునే సుమారు 180 ఎకరాల భూములను కోల్పోయామని గుర్తు చేసుకుంటున్నారు మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దో గొప్ప ఉన్న భూములను కూడా లాక్కుంటుందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పుడు ఈ యొక్క భూమి విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశమైంది దీనికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు ఏమి జవాబు ఇస్తారని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎర గా చూపిస్తున్న ఈ పథకాలు ప్రొసీడింగ్ కాపీలకే పరిమితం కానున్నాయి ఎందుకంటే రెండు రోజుల్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే తెలిసి జనవరి 26వ తేదీన ముఖ్యమంత్రి ఈ పథకాలను ప్రారంభించడంలో మతలబు ఏమిటో కాంగ్రెస్ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు.

# మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే వేగవంతం

## రైతుల సహకారంతో ఖచ్చితమైన పంట గణాంకాలు నమోదు



ప్రజాపక్షం/ మందమర్రి : మండలంలోని మందమర్రి, తిమ్మాపూర్ రెవెన్యూ గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ జోరుగా సాగుతోందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి సర్వే నెంబర్, సబ్‌డివిజన్ నెంబర్ వారీగా పంటల సాగు వివరాలు, నీటి వసతి, సాగు విధానాన్ని నిర్దిష్టంగా నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. సేకరించిన వివరాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ఎఇఒ లాగర్ యాప్ ద్వారా పొందుపరుస్తామని పేర్కొన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంటల ఖచ్చితమైన గణాంకాలు పొందవచ్చని, పంట దిగుబడి అంచనా సులభతరం అవుతుందని, పంటల కొనుగోలు ప్రణాళిక రూపొందించవచ్చని, పంట బీమా అమలు సులభతరం అవుతుందని, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టంపై ఖచ్చితమైన అంచనా వేయొచ్చని, ఇప్పటివరకు 2000 ఎకరాల్లో సర్వే పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేకు రైతులు తప్పకుండా సహకరించాలని కోరారు.

# కోనూరు గ్రామంలో విషాదం

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్ష:/ కాసిపేట :** మండలంలోని కోనూరు గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. పంట చేను రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంకటి మల్లయ్య (64) ఉదయం తన బర్రె కనిపించకపోవడంతో వెతుక్కుంటూ ఇంటి పక్కనున్న తోటకు వెళ్లాడు. అక్కడ తోట చుట్టూ జె వైర్ కట్టి విద్యుత్ ప్రవాహం ఉంచగా, తన బర్రె మృతి చెందిందని గమనించి, తీగను చూడకుండా దాటుతుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి, మృతుని కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ హెచ్చరిక చేస్తూ, పంట చేనులకు విద్యుత్ తీగలు అమర్చడం శిక్షార్హమైన నేరమని, ఎవరికైనా ఇలాంటివి కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్‌ను కలిసిన మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/రామగిరి :** మంథని జేఎన్టీయూ కళాశాలకు ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ను నాగపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మంథని జేఎన్టీయూ కళాశాలకు ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ బదిలీపై రాగా కాలేజీలో మాజీ సర్పంచ్ సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంథని జేఎన్టీయూ కాలేజీకి తిరిగి విధుల్లో మళ్ళీ ప్రిన్సిపల్‌గా చేరినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ కు మాజీ సర్పంచ్ సమ్మయ్య శుభాకాంక్షలు తెలిపారు.

# పాము కాటుతో గొర్రెల కాపరి మృతి



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపకుంట గ్రామానికి చెందిన కొయ్యడ రాజయ్య (53) అనే గొర్రెల కాపరి సోమవారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామగుండం మండలం లక్ష్మీపురం శివారులో గొర్లను మెపడం కోసం మంద ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో మంద ఏర్పాటు చేసుకున్న ప్రదేశం ప్రక్కన నేలపై సదరు గొర్ల కాపరి నిద్రించాడు. ఈ క్రమంలో విష పురుగు పాము కాటు వేయడంతో సదరు వ్యక్తి అదే నిద్ర మత్తులో ప్రాణాలు వదిలాడు. సదరు బాధిత కుటుంబ సభ్యులు ఎన్. టీ. పీ. సీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో మృతుని భౌతిక కాయానికి గోదావరి ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు మృతుడికి భార్య స్వరూప, కుమారులు రమేష్, సంజీవ్ లు ఉన్నారు.బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎన్. టీ. పీ. సీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మంథని:** మంథని మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కేక్ కట్ చేయగా ఆమెకు శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ పుప్పాల బాగ్యలక్ష్మి తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు బుద్దార్థి రాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మంథని అభివృద్ధి ప్రధాత పుట్ట శైలజ అని, ఆనాడు సర్పంచ్‌గా, ఈనాడు మున్సిపల్ చైర్ పర్సన్‌గా మంథనికి అబివృద్ధి బాటలు వేశారన్నారు. పుట్ట శైలజ ఆధ్వర్యంలో మంథనిలో అనేక అబివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రతి వార్డులో వసతులు కల్పించారని వారు గుర్తు చేశారు. అభివృద్ధికి బీజం వేసిన పుట్ట శైలజకు మంథని ప్రజలు మళ్లీ పట్టం కడుతారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మబ్బు నాగరాజు, బండారి శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ 11 ఎంసిఐ 04 ఎ : పర్యటనకు వెళ్తున్న విద్యార్థులు

# కామర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో అభ్యసిస్తున్న డిగ్రీ కామర్స్ విద్యార్థులకు కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి క్షేత్ర పర్యటన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి మండలం లోని అందుగులపేటలో గల సాయి నందిని సిరామిక్స్ పరిశ్రమను విద్యార్థులు సందర్శించారు. సిరామిక్సులో తయారయ్యే వస్తువులు, ఉత్పత్తులు, అమ్మకాలు, దిగుబడులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమం ద్వారా తమకు కామర్స్ సబ్జెక్టు పరంగా ఎంతో నైపుణ్యం కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రేష్మ, కామర్స్ లెక్చరర్ మహమ్మద్ రఫీ, అధ్యాపకులు పైడాకుల రవి, సునీల్, బుద్దే వంశీకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు, సాయి నందిని సిరామిక్స్ వ్యవస్థాపకులు గోపాల్ జాజు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం / నస్పూర్ :**నస్పూర్ పట్టణంలోని శ్రీ రెయిన్ బో పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాధికారి దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దామోదర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయన్నారు. ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ రజని, కరెస్పాండెంట్ అమన్ ప్రసాద్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రజని, కరెస్పాండెంట్ అమన్ ప్రసాద్ లు మాట్లాడుతూ, వైజ్ఞానిక ప్రదర్శనలో కేవలం సైన్స్ అంశాలు మాత్రమే కాకుండా ఇతర విషయ పాఠ్యాంశాల ప్రదర్శనకు చోటు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందడానికి, జ్ఞాన సముపార్జనకు తల్లిదండ్రులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు.

## భారత యాదవ సమితిలో కీలక మార్పులు

### దాసరి నాగేష్ యాదవ్ తొలగింపు

**ప్రజాపక్షం/చెన్నూర్‌టౌన్ :**భారత యాదవ సమితి (బివైఎస్)లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న దాసరి నాగేష్ యాదవ్‌ను పదవి నుండి తొలగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదేవిధంగా, సమితి జిల్లా కమిటీలను రద్దు చేస్తూ రాష్ట్ర కోర్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొర్రాజు వెంకట్ యాదవ్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ యాదవ్, కోర్ కమిటీ సభ్యులు సందేవేన మంజులవాణి యాదవ్, బైకాని శ్రవణ్ యాదవ్, సల్పలా వెంకటేష్ యాదవ్ సంయుక్తంగా ప్రకటన చేశారు. ఎవరైన సమితి పేరు దుర్వినియోగం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. త్వరలో కొత్త కమిటీని ఏర్పాటుచేసి సమితిని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

## పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దు కోసం ఐఎన్‌టియుసి కృషి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికుల పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దు కోసం ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ బి. జనక్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరుపుతూ కార్యాచరణను కొనసాగిస్తున్నారని ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు తెలిపారు. మంగళవారం ఉపరితల గని, ఐకె1ఎ గనులలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాయి బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు రెవెన్యూ మంత్రితో పలు దఫాలుగా చర్చలు జరిగినట్లు వెల్లడించారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిందని, సొంతింటి కల నెరవేర్చేందుకు రెవెన్యూ మంత్రితో చర్చలు జరిపి గనులలో కార్మికులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై, సింగరేణి భవిష్యత్‌కు కొత్త గనుల విస్తరణపై చర్చించడం జరిగిందన్నారు. అనంతరం మైన్‌లోని ప్రతి డిపార్ట్‌మెంట్ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. గని మేనేజర్‌కి సమస్యలు నివేదించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. డిప్యూటీ కేంద్ర ఉపాధ్యక్షులు గరిగే స్వామి, జనరల్ సెక్రటరీ ఏనుగు రవీందర్ రెడ్డి, కేంద్ర కమిటీ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఇతర యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సిహెచ్‌పి ఇంచార్జి డిజిఎం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :**శ్రీరాంపూర్ ప్రాంతంలోని సిహెచ్‌పి ఇంచార్జి డిజిఎం ఏకపక్ష నిర్ణయాల వల్ల కార్మికులు ఆందోళనలు, ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం(ఎఐటియుసి) డిప్యూటి ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదాలు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఇంచార్జ్ డిజిఎం ఏకపక్షంగా వ్యవహరిస్తూ సొంత నిర్ణయాలు తీసుకుంటూ రూల్స్ కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు కార్మిక సంఘంతో చట్ట ప్రకారం నిర్వహించవలసిన మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను వాయిదా వేస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డిజిఎం కు నచ్చిన వాళ్లను ఇష్టానుసారంగా చట్టానికి వ్యతిరేకంగా పనులను కల్పిస్తున్నారని, నచ్చిన వారికి ప్లేడేలను కల్పిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే చట్ట ప్రకారం గుర్తింపు కార్మిక సంఘంతో నిర్వహించాల్సిన మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను కాలానుగుణంగా నిర్వహించాలని లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ



**ప్రజాపక్షం/ నస్పూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సూచించారు. మంగళవారం నస్పూర్‌లోని జిల్లా కార్యాలయ భవనంలో అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్, పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రక్రియలు తప్పక పాటించాలి అని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది నియామకం పూర్తయిందని, పోలింగ్ సామగ్రి అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో గల 2,680 వార్డులకు, 306 గ్రామపంచాయతీలకు, 129 ఎంపిటిసి స్థానాలకు, 16 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్, ఎంపిటిసిలకు గులాబి రంగు, జెడ్‌పిటిసి, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కళాకారుల సమ్మేళనంలో ఎమ్మెల్యే ఏలేటి

**ప్రజాపక్షం/నిర్మల్ :**తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కళలు సాహితీ సంస్కృతి కవులు కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం ఆ ప్రభుత్వం తోవ లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు.ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్న భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్,వొడిసెల అర్జున్,జమాల్,చంద్రకాంత్,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,మండల అధ్య



క్షుడు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి,వెంకట్ రెడ్డి,నాయకులు సాగర్ రెడ్డి,పఠాని నర్సయ్య,విజయ్,గిల్లి విజయ్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,జిల్లాల కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన దుప్పి



**ప్రజాపక్షం /హాజీపూర్ :** జనవాసాల్లోకి వచ్చిన దుప్పి వీధికుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని గుడిపేట్ లో చోటుచేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం గుడిపేట్ శివారులోని ఎస్‌సి కాలనీలోకి చుక్కల దుప్పి రావడంతో వీది కుక్కలు వెంటపడి తరిమాయి. గమనించిన స్థానికులు కుక్కల బారినుండి దుప్పిని కాపాడి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సెక్షన్ ఆఫీసర్ అతహుల్లా, బీట్ అధికారి రాజేందర్ లు చుక్కల దుప్పి వున్న ప్రాంతానికి చేరుకొని అక్కడినుండి స్థానికులను అలికిడి చేయకుండా చేశారు. కొంత సేపు సేద తీరిన దుప్పిని ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువకు వెళ్ళేలా చేశారు. కాగా ఈ దుప్పి ఇటీవల కరీంనగర్ నుండి తీసుకువచ్చి క్వారీ సఫారీ రూట్ లో వదిలిన దుప్పిగా గుర్తించారు.

## గుండాల రోడ్డును పరిశీలించిన అటవీ శాఖ అధికారులు




**ప్రజాపక్షం/తిర్యాని:** తిర్యాని మండలంలోని రొంపల్లి నుండి గుండాల వరకు రిజర్వ్ ఫారెస్ట్ లో నిర్మించే రోడ్డు కు అటవీశాఖ అనుమతుల కోసం మంగళవారం అటవీశాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పిసిసిఎఫ్ అండ్ సిఎల్0డబ్ల్యూఎల్ ఏలు సింగ్ మేరు, సిఎఫ్ అండ్ పిడిపిటి శాంతారామ్‌లు రోడ్డు నిర్మించే అటవి ప్రాంతాన్ని, వన్యప్రాణుల పాస్‌ఎగో ప్లాన్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్, మంచిర్యాల అటవీశాఖ అధికారులు బాబ్లే సుశాంత్ సుఖదేవ్, చిన్న విశ్వనాథ్ బుసరెడ్డి, వేణుబాబు, తిర్యాని రేంజ్ అధికారి శ్రీనివాస్, తిర్యాని, గిన్నదరి అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగంలో సాంకేతిక నైపుణ్యం అవసరం




**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ కోర్సులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్మెంట్, హైదరాబాద్ టెక్నికల్ డైరెక్టర్ మంచికట్ల అనిల్ కుమార్ (ఐఐటి, రూర్కీ) ముఖ్య వక్తగా పాల్గొన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ప్రభావంతో సాఫ్ట్‌వేర్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్ వంటి ఆధునిక కోర్సులు అభ్యసిస్తే విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో అభివృద్ధి చెందాలంటే నిరంతర విద్య అవసరమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాఫ్ట్‌వేర్ కెరీర్ అవకాశాలు, భవిష్యత్తులో అవసరమయ్యే నైపుణ్యాలు వంటి అంశాలపై చర్చించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్, కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్‌చార్జ్ డాక్టర్ డి. లక్ష్మీ నరసింహం, అకడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్దన్, వసుంధర డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జాడి శ్యాంరావ్, రాజనర్సయ్య పాల్గొన్నారు.